3. శాప భయమును నేడ్చుచు – దావీదు – తన – పాప రూపము జూచుచు = తాపముతో పశ్చా–త్తాపముతో ప్రభుని – ప్రాపు గోరగనే క్ష – మాపణ నొందిన ॥కఱుణా॥

4. కాయమున వెత నోర్చుచు – యోధుడు పౌలు – సాయమీ ధర గోరుచు = రోయుచు దన ముల్లు – దీయుమని ప్రార్థించి – వేయిరెట్లుగ కృపయు – ప్యాయముగ నొందిన ॥కఱుణా॥

5. దినమంత పని జేయుచు – నాథుడా యేసు – జనుల బాధల మోయుచు = [1]ఇనుడు మరుగౌవేళ – జనకుని కడకేగి – మనసార విశ్రాంతి – యనుభవించిన స్థలము ॥కఱుణా॥

6. ఇల బ్రతుకంతయు ప్రార్థన – ప్రభు యేసునకు – సిలువే తన తుది ప్రార్థన = చెలువుగ విజ్ఞాప – నలు జేయుచును మనపై – గలకాలమును దీవె –నలు వర్షించెడి చోటు ॥కఱుణా॥

–ఏ.బి. మాసిలామణి

## 379 భక్తుని ఆసక్తి

రా – కాంభోజి (చాయ : చేడియలు గుంపుగూడిరి) తా–అట

యేసు పరలోక నాయక – సువి – శేష సుఫల ప్రదాయక = దోషరహిత ప్ర – క్రాశ స్వయ ఛిద్వి లాస పరమ ని – వాస బుధ దేవ ॥యేసు॥

1. మంచి మనసాక్ష్య మియ్యవే – శ్రమల – నెంచి – కృపల నందియ్యవే = వంచనల – నెడ – లించి మొఱ చిత్త – గించి మిగుల ర–క్షించు మిఁక వేగ ॥యేసు॥

2. నీరసుఁడ నని పోనాడక – యొద్దఁ– జేరి నిర్దయఁ జూడక = సారస త్కృప లూరననుఁ బ్రోచు – వార లెవ్వ రు–న్నారు నీవుఁ గాక ॥యేసు॥

3. కన్నతండ్రి నీ పాదముల్ – పొడ – గన్న వారి హృద్భేదముల్ = అన్ని దొల గునని – యన్న శుభరవం – బెన్ని విన్నాఁడ – నన్నవగు క్రీస్తు ॥యేసు॥

[1]రాత్రివేళ.



4. శంకలను వెడలఁగొట్టవే – లోకా – టంకముల నెత్తి మొట్టవే = యింక నా యఘ – పంకమును గృప – నింక గను నిష్క – ళంకునిఁగఁ జేయు ॥యేసు॥

5. దిక్కు నీవని నమ్మితి – నిన్నే – మ్రొక్క పంతంబుఁ జేసితి = చక్కగా నల పి – శాచి దుర్మోహ – దృక్కణంచి నీ – చక్కిఁ జేర్చు మో ॥యేసు॥

–రావూరి లక్ష్మయ్య

## 380 సహాయము కొరకు ప్రార్థన

రా – రేగుప్తి (చాయ : ఖండించవలెను) తా–త్రిపుట

నా యేసు నాథా – ననుఁ జూడవే – నా జీవనాథా = నా యేసునాథ మా – నవ పాప మోచక – నీ యనుగ్రహముచే – నిరతంబు భువిలోన ॥నా యేసు॥

1. వింటిని నేను – నా హృదయంబు – వింతఁ బొందఁగను = మింటనుండి నీవు – మేదిని కరుదెంచి – యెంటి నర్పించితి – వొనరంగ నా కొరకు ॥నాయేసు॥

2. నీ యానతులను – నిజముగ మీరి – నే నుంటి మున్ను = నా యెదను గుందుచు– నా పాపముల కొరకు – నీ యొద్దఁ జేరెద – నిజరక్షకుఁడ వనుచు ॥నా యేసు॥

3. నేను నీ నెనరు – రుచి జూచితి – నిది యెంతో తనరు = దీనుఁడ నగు నేను – ధృఢ కృతజ్ఞత ప్రేమల్ – గానుపింపఁగ నీ – కడకు వత్తును దేవ ॥నా యేసు॥

4. నే నశక్తుడను – నిను సేవింప – నిత్యంబు ధరను = గానఁ బ్రార్థనఁ బూని – ఘనుఁడ వని నమ్ముచు – నానందమున వత్తు – ననిశంబు నీ దరికి ॥నా యేసు॥

5. దయ చేయు మయ్యా – సత్యాత్మను – దాసుని కిపుడు = దయచేసి శుద్ధాత్మఁ – ద్వరగాఁ గల్గించుము – ప్రియముగ నీ సేవ పెంపుసేయఁగ శక్తి ॥నా యేసు॥